పెన్ పవర్
ప్రకాశం




# పొదిలిలో ఇరిగేషన్
# ఆస్తులు హాం పట్

**పొదిలి, పెన్ పవర్, జూలై 23**

"ఊరందరిదీ ఒక దారైతే ఉలిపి కట్టేది మరో దారి"అన్న సామెత పొదిలిలోని ఇరిగేషన్ శాఖకు ఇట్టే సరిపోతుంది. ఎందుకంటారా! ప్రభుత్వ ఇతర శాఖలు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, తమ ఆస్తుల్ని సైతం కాపాడుకుంటుంటే, అందుకు భిన్నంగా పొదిలిలోని ఇరిగేషన్ శాఖ మాత్రం వ్యవహరిస్తుందనే విమర్శలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి పొదిలి పట్టణంలోని విలువైన ఇరిగేషన్ శాఖకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ, ఆ శాఖకు చెందిన అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు పోయేది ప్రభుత్వ ఆస్తులే తప్ప తమవి కావుగా అనే దృష్టితో ఆ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి పొదిలిలో ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం ఉన్నప్పటికీ, ఆ శాఖకు చెందిన అధికారులు రావడం మాత్రం వేళ్ళ మీద లెక్కేసుకోవచ్చని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు పొదిలిలోని ఇరిగేషన్ శాఖ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళుతుండడంతో ఆక్రమణదారుల కు ఇక్కడి ఇరిగేషన్ ఆస్తులు కబ్జా చేయడం ఐస్ క్రీమ్ తిన్నంత ఈజీగా మారింది పట్టణ శివారులోని దర్శి రోడ్డు ప్రాంతంలో గల తోళ్ళ మడుగు పూర్తిగా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోయింది స్థానిక పెద్ద చెరువు తోపాటు పంట పొలాలలోని నీరు ప్రవహించే తోళ్లమడుగు ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో చిక్కుకొని పోయిందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఆ ప్రాంతంలో శాశ్వత భవన నిర్మాణాలు చేసుకుంటున్నప్పటికీ, పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు పొదిలి పట్టణంలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం కేవలం ఇరువురు అటెండర్లతోనే నిర్వహణ సాగుతుందని పలువురు ఆక్షేపిస్తున్నారు వ్యవసాయపరమైన సలహాలు సూచనల కోసం ఇరిగేషన్ కార్యాలయం కు వెళితే అధికారులు క్యాంపుకు వెళ్లారనే సమాధానం వినిపిస్తుందని పలువురు వ్యంగంగా చెప్పారు పొదిలిలోని ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరును ఉన్నతాధికారులు గాని, పాలకులు గాని పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పొదిలిలోని ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరు పై దృష్టి సారించి, ఇరిగేషన్ అధికారులు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# నిప్పుతో ముప్పు
# విద్యుత్తు కేంద్రాలకు రక్షణ ఏది?

## సబ్ స్టేషన్ లో కనిపించని సీవో-2
## ఖాళీగా కనిపిస్తున్న ఇసుక బకెట్లు.. తేడా వస్తే అంతే సంగతులు

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 23**

మండల పరిధిలో 33/11 కేవీ సామర్థ్యం కలిగిన విద్యుత్ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను ఉన్నతాధికారులు విస్మరిస్తున్నారు. కాలం చెల్లిన సీవో-2 సిలిండర్లు మరియు ఇసుక నింపని బకెట్లు సబ్ స్టేషన్ లో దర్శనమిస్తున్నాయి. ఆ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం లేదు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో ఉప కేంద్రాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే సత్వరంగా నష్ట నివారణ చర్యలు చేపట్టలేని విపత్కర పరిస్థితులున్నాయి. ముందు జాగ్రత్తగా భద్రతా చర్యలకు అవసరమైన రక్షణ పరికరాలను యంత్రాంగం సమకూర్చడం లేదు. కొత్తగా ఉప కేంద్రాలను ప్రారంభించినప్పుడు ఏర్పాటైన సీవో-2 సిలిండర్లు, ఇసుక బక్కెట్లు నేడు నిరుపయోగం లో ఉన్నాయి. వాటిని చూద్దామంటే ఎక్కడ అనవాళ్ళు లేకపోవడం గమనార్హం. గృహ, పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ ఇతర అవసరాలకు 33 /11 కేవీ ఉప కేంద్రాల నుంచి విద్యుత్ సరఫరా అవుతోంది. అధిక లోడ్ ఇతర సాంకేతిక లోపాలు ప్రకృతి వైపరీత్యాలు కారణంగా ఆయా చోట్ల అగ్ని ప్రమాదా లను అదుపులోకి తెచ్చేందుకు భద్రతా చర్యలు తీసికట్టుగా ఉన్నాయి. మండలంలో ఉన్న 4 ఉప కేంద్రాల్లోని సీవో-2, ఇసుక బకెట్లు మూలన పడ్డట్లు తెలుస్తోంది. మండల పరిధిలో వలేటివారిపాలెం, చుండి, పోకూరు, నలదల పూరు గ్రామాల్లో 33/11 కేవీ సామర్థ్యం కలిగిన విద్యుత్తు ఉప కేంద్రాలు మొత్తం 4 ఉన్నాయి. కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలంటే రూ.1.30 కోట్ల రూపాయలు పైన ఖర్చు అవుతోంది. దానిలో 5, 8 ఎంవీఏ నియంత్రికలు పనిచేస్తాయి. మామూలుగా కొత్తగా ఏర్పాటైన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల్లో 4 చొప్పున సీవో-2 సిలెండర్లు, ఇసుక బకెట్లును వినియోగిస్తారు. అయితే వలేటివారిపాలెం మండల పరిధిలోని 4 విద్యుత్ ఉప కేంద్రాల్లో ఏళ్ళు గడుస్తున్నా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు కాకపోవడం గమనార్హం. ఇక్కడ ముఖ్యంగా కాలం చెల్లిన సీవో-2 సిలెండర్లు, ఇసుక బకెట్లు వల్ల ఉప కేంద్రాలకు భద్రతా ప్రమాణాలు దిగదుడుపుగా ఉన్నాయి. 5 కిలోల బరువు కలిగిన సీవో-2 సిలెండర్లు మార్కెట్లో రూ.8,500 లేదా 9 వేల వరకు ఉంటుందని చెబుతున్నారు . మంటలు అదుపు చేసేందుకు ఈ సీవో- 2 వాయువు కీలకంగా పనిచేస్తుంది. అయితే కాలం చెల్లిన సీవో-2 సిలెండర్లు మన ఉపకేంద్రాల్లో దర్శనమిస్తున్నాయి. ఉచితంగా దొరికే ఇసుక కూడా బకెట్లలో లేకపోవడం మరి విడ్డూరంగా ఉంది.



# ఒంగోలు నగరంలో 3600 అడుగుల త్రివర్ణ పతాకంతో దేశభక్తి ర్యాలీ



## - వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో విస్తృత జాతీయ పతాక ప్రదర్శన
## - పాల్గొన్న జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్,ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల్లా రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శిద్ధా వెంకట సూర్య ప్రకాష్ రావు, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ చొరవతో, జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం జాతీయ పతాక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు, వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ గ్రౌండ్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు సుమారు 3600 అడుగుల పొడవైన జాతీయ జెండాతో బుధవారం ఈ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ జాతీయ జెండాను తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించడం మనకు గర్వకారణమని, మన ఆంధ్ర ప్రాంతానికి చెందిన మహోన్నత వ్యక్తికి ఇలాంటి గొప్ప ఘనత దక్కిందని, త్రివర్ణ పతాకాన్ని చూస్తేనే.. మనలో సహజంగానే దేశభక్తి, గర్వం ఉరకలేస్తాయని, మన గ్రామం, మన మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం, తల్లిదండ్రులు ఎలాగో మన త్రివర్ణ పతాకం అన్నా కూడా మనకు మంచి స్ఫూర్తి కలుగుతుంది. శాంతి, సహనం, అహింస అనే తత్వాన్ని మన జాతీయ జెండా చాటి చెబుతుందని అన్నారు. జాతీయ భావనను, సమైక్యతను పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషదాయకామని తెలిపారు. 3600 అడుగుల పొడవున్న జాతీయ జెండాతో ఒంగోలు నగరంలో నిర్వహించిన ర్యాలీ జిల్లా ప్రజల గర్వకారణంగా నిలిచిందని చెప్పారు. మువ్వన్నెల పతాకం రెపరెపలాడుతూ నగరాన్ని ముస్తాబుగా మార్చిందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత, మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని విద్యార్థులు, వాహనదారులకు సూచించారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో 3,600 అడుగుల జాతీయ పతాకాన్ని రూపొందించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులు చోటు సంపాదించుకునేలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన వాసవి క్లబ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు ఆర్థిక అసమానతలు తొలగించేలా పేదవారిని ధనవంతులు వారికి తోచిన విధంగా సహాయపడి ఆర్థికంగా ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి 4 అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జనార్దన్ రావు తెలిపారు. ఉన్నదాంట్లోనే ఎంతో కొంత సమాజంలోని పేదవాళ్లకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని దామచర్ల జనార్ధన్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ యం. శ్రీనివాసరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**



**పొదిలి, పెన్ పవర్, జులై 23**

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు చెప్పారు బుధవారం నాడు స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో కీలకమైంది అన్నారు ఆ దశలో ఎటువంటి పొరపాట్లు చేసిన, బంగారు భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలు జీవితాలను అంధ కారం లో నెట్టివేస్తాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు విద్యార్థులు అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు అలాగే తమ తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు, ఆశయాలు నెరవేర్చే విధంగా విద్యార్థులు తయారు కావాలని ఎస్సై వేమన కోరారు ఈ కార్యక్రమంలో అల్ఫా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ చెత్త సేకరణ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

## - పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కలెక్టర్







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జులై 23**

ఒంగోలు నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించడంతో పాటు డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు నగరంలో కోట వీధి, బలరాం కాలనీ, మిలటరీ కాలనీ, దిబ్బల రోడ్డు తదితర ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ బాపూజీ కాంప్లెక్స్ ఎదురగా వున్న కోట వీధిని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ వారానికి ఎన్ని రోజులు ఇంటింటి చెత్త సేకరణ జరుగుచున్నది, చెత్త సేకరణకు శానిటేషన్ సిబ్బంది వస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త వేరుచేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాత మార్కెట్ సెంటర్ లో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒంగోలు నగరంలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన శానిటేషన్ సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారుల్లో మురుగునీరు నిల్వ కుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బలరాం కాలనీ, మిలటరీ



కాలనీని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. చెత్త సేకరణ జరుగుచున్నది కాని, మురుగు కాలువల క్లీనింగ్ జరగడం లేదని ఆ ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రంగా నిర్వహించడంతో పాటు డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దోమల నివారణ చర్యలు కచ్చితంగా జరగాలని అందుకనుగుణంగా డివిజన్స్ వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అలాగే వర్షా కాలం సీజన్ ప్రారంభమైనందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు డెంగు, మలేరియా, చికెన్ గున్యా



వ్యాధులు ప్రజలు గురికాకుండా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చేపట్టిన దోమల నివారణ చర్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్, శానిటేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దిబ్బల రోడ్డు ప్రాంతాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు మునిసిపల్ కమిషనర్ డా. కే. వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా . వెంకటేశ్వర రావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కదిరి పార్థసారథి ని కలిసిన కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ- కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ని ఆయన కార్యాలయంలో బుధవారం కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె లక్ష్మీ నారాయణ,మేనేజర్ కె. విజయలక్ష్మి మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సిబ్బంది,కళాశాల సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

# గుడ్ టచ్ -బ్యాట్ టచ్ పై అవగాహన..



**పుల్లల చెరువు పెన్ పవర్ జులై 23**

పుల్లల చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, గుడ్ టచ్- బాడ్ టచ్, గంజాయి,బాల్య వివాహాలు పై జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం పుల్లల చెరువు ఎస్ ఐ సంపత్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.గంజాయికి,నాటుసారకి అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని, విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు.యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేరనీయొద్దన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి పోక్సో పై చైతన్యం పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బాల్యవివాహాల వల్ల కలుగు నష్టాలు, సమస్యలు తెలి యజేస్తూ వాటిని ప్రోత్సహించిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టంపై వివరించారు.ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాని లేని నావ గిద్దలూరు వైఎస్సార్ సీపీ

**బాబు షూరిటీ , మోసం గ్యారెంటీ విస్తృత స్థాయి సమావేశం లో గంధరగోళం**

**సమావేశానికి హాజరు కానీ పలువురు నాయకులు**

**నాయకులను కలుపుకొని పోయిన దా దాఖలాలు కనిపించని వైనం**

**మాజీ ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తంచేసిన ఎంపిటిసి, ఇది సమయం కాదు అని ఖండించని నాయకులు**



**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

గిద్దలూరు లో వైఎస్సార్ సీపీ చుక్కాని లేని నవలా మారిందనటంలో ఎలాంటి సందేహమే లేదని ఆపార్టీ నాయకులే గుసగుసలు పడుతున్నారు. ఈ నెల 22నజరిగిన నియోజకవర్గ స్థాయి సమమావేశంలో లుక, లుకలు బయటపడినట్లు కనిపిస్తోంది. నియోజకవర్గంలో ని పాత, కొత్త వైఎస్సార్ సీపీ నాయకులను కలుపుకొని పోయిన దాఖలాలూ లేవని ఆపార్టీ నాయకులే అంటున్నారు. ఈకార్యక్రమంలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కామురి రమానారెడ్డిలకు ఆహ్వానం లేదు ,దాంతో వారు సమావేశానికి డుమ్మాకొట్టారు. ఇది ఇలాఉండగా కార్యక్రంచేపట్టిన ఉదేశ్యం ప్రక్కదారి పట్టి పూర్వపు



ఎమ్మెల్యే పై ఒక ఎంపిటిసి ఆరోపణలు గుప్పించటం, ఆ ఆరోపణలను వేదికపై ఉన్న బడా నాయకులు ఖండించక పోవటంతో దుమారం రేగింది. అందుకు మాజీ ఎమ్మెల్యే అన్నా తీవ్రస్థాయిలో కౌంటర్ ఇవ్వటంజరిగింది. కాకుండా టిడిపి వైఫల్యాలు బయటపెట్టేదానికన్నా అంతర్గత విమర్శలు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇదిఇలా ఉండగా గిద్దలూరు ఇంచార్జి కార్యకర్తలకు అందుబాటులో ఉండటం లేదనేది కార్యకర్తల వేదనగా కన్పిస్తుంది . ఇంచార్జి ఎప్పుడో ఒకసారి చుట్టం చూపుగా వచ్చిపోతుంటారనే విమర్శ ఉంది. గిద్దలూరు కు ఎప్పుడు అందుబాటులో ,అండగాఉండే ఇన్చార్జిని నియమించమని పార్టీ అధినేతకు ఎంతమంది విన్నవించినా అధినేత ఇప్పటికి ఇంతే సర్దుబాటు చేసుకొండనే సమాధానమే వస్తుందే తప్ప పూర్తి స్థాయిలో ఆలోచన చేయటం లేదనే విమర్శ కూడా ఉంది. దీంతో స్థానిక నాయకులు పార్టీ కార్యక్రమాలు ఏవిచేస్తే ఏమవుతుందోనని మిన్నకుంటున్నారు. నాయకులే ఎవరికి వారే ఉంటే కార్యకర్తలు ఏమిచేస్తారని ఆపార్టీ వారే గుసగుసలు పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్టేట్మెంట్ నియోజకవర్గంలో వైరల్ అవుతుంది. ఇట్లాగైతే వైఎస్సార్ సీపీ గిద్దలూరు లో బట్టకట్టేనా అనే ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో వైఎస్సార్సీపీ కి కంచుకోటలాగా ఉన్న గిద్దలూరు , 2019 లో రాష్ట్రంలో రెండవ స్థానంలో 81వేల పై చిలుక మెజార్టీ రాగా 2024 లో అధిష్టానం నూతన ప్రయోగం వలన కంచుకోట బీటలు వారింది. వైఎస్సార్ సీపీ చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. నాటినుంచి ఇక్కడ వైఎస్సార్ సీపీ చుక్కాని లేని నావలానే ఉంది.

# ఘనంగా చంద్ర శేఖర్ అజాద్,బాల గంగాధర్ తిలక్‌ల జన్మదిన వేడుకలు

**బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో**



**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో చంద్ర శేఖర్ అజాద్, బాల గంగాధర్ తిలక్ ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు, వురి కొయ్యను ముద్దాడి వీర మరణం పొందిన యోధుడు,ఆ మహనీయుని,స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని నినదించిన యోధుడు బాల గంగాధర్ తిలక్ అని దేశ సమైక్యతకు కృషి చేసిన అపర దేశ భక్తుడు అని ఆ మహనీయుల ఆశయాలకు అను గుణంగా యువత నడుచు కోవాలన్నార ఈ కార్య క్రమం లో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,సీనియర్ నాయకులు చంద్ర మోహన్,మాజీ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధుల్ల,మాజీ జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,మాజీ పట్టణ ఓ బి సి మోర్చ అధ్యక్షులు కొప్పుల నర్సింహులు,పట్టణ ట్రెజర్ నూకల శ్రీనివాసులు,రమణ రెడ్డి,వేమూరి శ్రీనివాసులు,మిరియాల హరి,శివపురం హరి,ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఉచిత ఫిజియోథెరఫి సేవలను సద్వినియోగం చేసుకోండి

**ఎంఈఓ గోవర్ధన్**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 23**

మండల కేంద్రమైన గుడ్లూరులోని భవిత కేంద్రంలో ప్రతి బుధవారం జరుగు ఉచిత ఫిజియోథెరఫి సేవలను గుడ్లూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యా అధికారి ఎం.గోవర్ధన్ బుధవారం తెలిపారు. ఎంఈఓ ఎం.గోవర్ధన్ మాట్లాడుతూ గుడ్లూరు నందు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న భవిత సెంటర్ నందు ప్రతీ బుధవారం ఫిజియోథెరఫి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఫిజియోథెరఫి వైద్యులు డాక్టర్ కె.సురేష్ హాజరు అయ్యి, అవసరం ఉన్న అందరు విద్యార్థులకు, ఇతర గ్రామస్తులకు ఉచితంగా ఫిజియోథెరఫి సేవలు అందిస్తారని తెలిపారు. కావున గుడ్లూరు మండలంలో ఫిజియోథెరఫి సేవలు అవసరమున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఈఓ గోవర్ధన్ కోరారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి, ప్రభాకర్ పిలుపు**



**పామూరు, పెన్ పవర్,జులై23**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో భారీ స్థాయిలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి,ప్రభాకర్ లు పిలుపునిచ్చారు. స్థానిక విరాట్ నగర్ లోని శాఖ కార్యకర్తలతో కలిసి రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం 1925లో ఏర్పడినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్నాయని, భూమికోసం భుక్తి కోసం దున్నేవాడిదే భూమి అనే నినాదాలతో కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి ఫలితం సాధించిందని వారు అన్నారు. అనేక వేల ఎకరాలు భూములు భూస్వాములు చేతిలో నుండి ప్రజలకు పంచి ఇచ్చినటువంటి పార్టీ సిపిఐ అని వారు అన్నారు. అలాంటి పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రం నలుమూలల నుంచి 26 జిల్లాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని, మొదటిరోజు అనగా 23వ తేదీ వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని, అలాగే 24 25తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందని వారు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభ జయప్రదానికి ప్రజలు, వ్యాపారవేత్తలు, మేధావులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నష్టపరిహారం కోసం ఏడు నెలల నిరీక్షణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

అకస్మాత్తుగా కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు మండలంలోని పెద్ద గోగులపల్లి, వెంగన గుంట, ఆర్కేపల్లి, కంభంపాడు, కె అగ్రహారం తదితర గ్రామాలకు చెందిన రైతులు సుమారు 800 ఎకరాలలో మినుము పంట సాగు చేశారు కోత దశకు చేరుకున్న సమయంలో అకాల వర్షం కురవడంతో సాగు చేసిన పంటలు వర్షాల దాటికి పూర్తిగా పొలంలో నీరు నిలవడంతో కాయలు కూలిపోయాయి దీంతో మినుము పంట పూర్తిగా దెబ్బ తిన్నది అప్పు చేసి ఖర్చులు పెట్టి పంటలు వేసిన రైతులకు వంట చేతికందక కష్టానికి ఫలితంగా కనీసం నష్టపరిహారం అయినా అందుతుందని ఆశతో వ్యవసాయ అధికారులకు తెలిపారు కానీ వ్యవసాయ అధికారులు నష్టాన్ని పరిశీలించి, నష్టపరిహారానికి ప్రణాళికను రూపొందించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించారు కనిగిరి ఎడిఏ ఆధ్వర్యంలో నష్టపరిహారం జాబితాను కూడా ప్రభుత్వానికి అందజేశారు కానీ ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందలేదు ఏడు నెలలు నిరీక్షణ చేసిన నష్టపరిహారం రాకపోవడంతో అప్పుల రూపంలో పెట్టుబడులు తెచ్చి ఆర్థిక భారాన్ని తట్టుకోలేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ అధికారులు



పంట నష్టాన్ని పరిశీలించి వివరాలను పై అధికారులకు పంపిన పరిహారం అమలుపై ప్రగతి లేక రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు పంట నష్టపోయిన రైతులందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం కింద నమోదు చేసుకొని ఉన్నారు రైతులు ఇన్పుట్ సబ్సిడి, క్రాప్ డ్యామేజీ క్రింద పంట నష్ట పరిహారం అందుతుందని ఆశతో ఎదురు చూశారు కానీ ఇప్పటికీ ఇన్పుట్ సబ్సిడీ కూడా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం విడుదల చేయాలని రైతులు కోరారు.



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

పునుగుపాటి రవికుమార్ పెద్ద గోగులపల్లి

గత ఏడాది సాగు చేసిన మినిమం అకాల వర్షాలకు తీవ్రంగా దెబ్బతింది మండలంలో భారీ వర్షాల కారణంగా మినుము పంటలు నీట మునిగి రైతులు నష్టపోయారు ఎంతో కష్టపడి మినుము సాగు చేసిన రైతులకు ఏడు నెలలు ఎదురుచూసిన ఇప్పటివరకు నష్టపరిహారం అందకపోవడం బాధాకరమని తెలిపారు కనీసం ఇన్పుట్ సబ్సిడీ కూడా అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు నష్టపహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా మినుము పంట సాగు చేసి నష్టపోయిన రైతు కోడి పిల్లల బాల గురవయ్య మాట్లాడుతూ పంట దిగుబడి రావాల్సిన సమయంలో అకాల వర్షం కురవడంతో మినుము పంట పూర్తిగా నేత మునిగి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు ఇది వ్యవసాయ అధికారులు వచ్చి పరిశీలించాక ఎలాంటి పరిహారము ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు మరోసారి ఉన్నతాధికారులకు న్యాయం చేయాలని కోరారు.

## ట్రైబల్ వెల్ఫేర్ హైస్కూల్ ఆశ్రమ పాఠశాలలో కంటి పరీక్షలు





**పొన్నలూరు పెన్ పవర్ జులై 23**

మండల కేంద్రమైన పొన్నలూరు లోని ట్రైబుల్ ఆశ్రమ పాఠశాలలోనీ విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడమైనదనీ ప్రాథమిక ఆరోగ్య అధికారి రవి కుమార్ తెలిపారు.వీరిలో ఒకరికి కంటి అద్దాలు అవసరమైనవనీ దానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి వివరాలు సేకరించడమైనదనీ ఈ విద్యార్థికి అతి త్వరలోనే కంటి అద్దాలు ఏర్పాటు చేస్తామని కంటి వైద్య నిపుణులు వెంకటేశ్వర్లు తెలియజేశారు .ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య , డాక్టర్ రవి కిరణ్ , డాక్టర్ శ్రీకాంత్ ఈ వైద్య శిబిరంలో పాల్గొని పిల్లలకు కంటికి సంబందించిన జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని అవయవాలు కల్లా కన్ను చాలా ముఖ్యమైన భాగమని కంటి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారుల తో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీ భాస్కర రావు సూపర్వైజర్ శ్రీ శ్రీనివాస రావు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన రెండు బైక్ లకు చెక్ పెట్టిన ఎస్ఐ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

రాచర్ల గ్రామంలో మాడిఫైడ్ సైలెన్సర్ కలిగిన ద్విచక్ర వాహనాలు గ్రామంలో తిరుగుతూ సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూన్న నేపద్యంలో ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని ఎస్సై సీజ్ చేశారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లతో తిరుగుతూ విపరీతమైన శబ్దాలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు ద్విచక్రవాహనదారులను హెచ్చరించారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తనని నేరుగా సంప్రదించ వచ్చని ప్రజలకు సూచించారు.

# 73 లక్షలతో జిల్లా గ్రంధాలయం

### ఆధునీకరణ - జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

ఒంగోలు నగరంలోని జిల్లా గ్రంధాలయ సంస్థలో 73 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్,జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ ఆర్ గోపాల క్రిష్ణ తెలిపారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ , జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇంచార్జి ఆర్.. గోపాల క్రిష్ణ అధ్యక్షతన జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశం.. జిల్లా గ్రంధాలయ సంస్థ సెస్ కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో 73 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ ఆధునీకరణ పనులకు గాను తొలి విడతగా 23 లక్షల రూపాయల నిధులను కూడా మంజూరు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ రూపంలో కలెక్ట్ చేసే లైబ్రరీ సెస్ మొత్తాలను సంబంధిత నగర పాలక సంస్థలు, గ్రామ పంచాయతీలు వెంటనే జిల్లా గ్రంధాలయ సంస్థకు బకాయిలు లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ల ను, జిల్లా పంచాయాతీ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వారీగా పెండింగ్ లో వున్న లైబ్రరీ సెస్ బకాయిలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. దిన, వార పక్ష, మాస పత్రికల వివరాలు, వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాల వివరాలను ఆరా తీశారు. గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించి 2025-26 బడ్జెట్ ను, కందుకూరు, వలేటివారిపాలెం, ముండ్లమూరు, కొమరోలు శాఖా గ్రంథాలయాల భవనాలకు 5 శాతం అద్దె పెంపు వంటి అంశాలను జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో కమిటీ ఆమోదించినది. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శివా రెడ్డి, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, ఆడిట్ అధికారి రమేష్, ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని అన్ని మునిసిపాలటీల కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెయిడ్ ఆర్టిస్టులతో కూటమి ప్రభుత్వానికి నష్టం లేదు-ఎమ్మెల్యే అశోక్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పొలిటికల్ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఇటీవల దర్శిలో పర్యటించిన వైసిపి అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల.. నారా లోకేష్ పై చేసిన తీవ్ర విమర్శలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు వచ్చి కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి లోకేష్ సమర్ధవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాల్లో సుపరిపాలన సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం , అబివృద్ధి దేయంగా కూటమి పాలన సాగిస్తుందనిపేర్కొన్నారు . జగనే మానమ్మకం అనే నినాదం 2024 లోనే ప్రజలు చెల్లు చీటి చించేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రజానమ్మకాన్ని పోగొట్టుకున్నారని, అందుకే ఆయనకు కనీసం ప్రతిపక్ష హోదాకూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వసుపరిపాలన పై పెయిడ్ ఆర్టిస్టు లతో బురద చల్లించే ముందు ప్రజలు మనల్ని ఎందుకు ఓడించారు అనే ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. అయిన నేటికి వైఎస్సార్ సీపీ వారిలో మార్పురాలేదని , అశోక్ రెడ్డి పేర్కొన్నారు. జగన్ రెడ్డి హయాంలో అన్ని స్కీం లు స్కామ్ లేనన్నారు. లిక్కర్, సాండ్ , మైన్ తదితర దోపిడీలు అని నాడేజారిగాయని పేర్కొన్నారు. నేడు వారి అక్రమాలు త్రవ్వేకొద్ది బయటపడుతున్నాయన్నారు. జగన్ ను నమ్మినవారంత జైలు కు వెళుతున్నారని ఎద్దేవా చేశారు. జగనే మా నమ్మకం అని ఇంటింటికి స్టిక్కర్ అంటించారని , కానీ ప్రజలు ఆయన్ను నమ్మలేదని, అయితే ఆయన్ను బాగానమ్మిన వారంతా జైల్ లో ఉన్నారని, పేర్కొన్నారు. ఎంత మంది పెయిడ్ ఆర్టిస్టులు , ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు ఆయన్ను నమ్మేస్తితిలో లేరన్నారు ఏమిచేశాడని జగన్ను నమ్మాలి అని అశోక్ ప్రశ్నించారు. సంపూర్ణ మద్యనిషేధం చేస్తానని, చేశాడని నమ్మాలా, ధరల స్థిరీకరణ నిధులు ఏర్పాటు చేస్థానాన్ని దానిఊసే ఇతనందుకు నమ్మాలా సీపీఎస్ రద్దుచేశాడని నమ్మాలా, అమ్మవడి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తానని చెప్పి ఒక్కరికే ఇచ్చాడని నమ్మాలా జాబ్ క్యాలెండర్ ప్రతి జనవరిలో వేస్తానని వేయనదుకు నమ్మాలా? వ్యవస్థలన్నిటినీ బ్రష్టుపట్టించి రాజారెడ్డి రాజ్యాంగం నడిపి ప్రతిపక్ష నేతల నోరునొక్కి హౌస్ అరెస్టులు చేసినందుకు నమ్మాలా దేనికి నమ్మాలని ఆయన ఎదురు ప్రశ్నవేశారు .నేడు కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమం, అబివృద్ధి అందిస్తుందని. పేర్కొన్నారు.

## చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యం

### తెలుగుదేశం నాయకులు నరసింహారావు స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జూలై 23**

చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని తెలుగుదేశం నాయకులు గాలి ముట్టి నరసింహారావు చెప్పారు బుధవారం నాడు స్థానిక 20 వ వార్డులోని 243వ బూత్ పరిధిలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసింహారావు ఆ బూత్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో నరసింహారావు తో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బండ్లమూడిలో కిషోరి వికాసం శిక్షణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామం లో కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం కౌమర దశలో ఉన్న బాలబాలికలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ, సాధికార అధికారిణి సువర్ణ వారి ఆధ్వర్యంలో సిడిపిఓ ఇవాంజెలిన్ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, న్యాయ, పర్యవేక్షణ అధికారి బి.రత్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని 11 నుంచి 14 సంవత్సరాలు, 15 నుంచి 18 సంవత్సరాలు లోపు బాల బాలికలకు లింగ వివక్షత, సంపూర్ణ ఆహారం ఆరోగ్యం, బాల్యవివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా,బాలల చట్టాలు, బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా కలిగే ఉపయోగాలు, గురువుల యొక్క విశిష్టత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి హై స్కూల్, జూనియర్ కాలేజ్ ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలలో జరుగుతుందని తెలిపారు. చీమకుర్తి ఎస్ఐ ఆర్ కృష్ణయ్య మానవ అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ అధికారి శ్రీలక్ష్మి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై, బాలలు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. హై స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ శాస్త్రి, నోడల్ టీచర్ విశ్వభారతి, శామ్యూల్ రాజ్ డిసిపియు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ పి నాగలక్ష్మి, సిహెచ్ శైలజ, స్కూల్స్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పై ఎన్.సి.సి క్యాడెట్స్ అవగాహన





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రత్యర్థి దేశ తీవ్రవాదుల దాడిని భారతదేశ సైన్యం ఎలా ఎదుర్కుందో ఎన్.సి.సి క్యాడెట్లకు వివరించారు 34ఏ ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలుకు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్ ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజిలో ఆపరేషన్ సింధూర్ పై అవగాహన కల్పించారు. కళాశాలలోని విశ్వేశ్వరయ్య సెమినార్ హాలులో బుధవారం ఈ కార్యక్రమం జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలియజేశారు. అసలు జమ్మూ కాశ్మీర్ లో పరిస్థితులు ఎలా ఉంటాయి? పెహల్గామ్ లో అటాక్స్ ఎలా జరిగాయి. ఆ తర్వాత ఆపరేషన్ సింధూర్ ని ఎలా నిర్వహించారు? మన వాళ్లు పాకిస్థాన్ సైనికులను ఎలా ఎదుర్కొన్నారు? తదితర అంశాలపై క్యాడెట్స్ కి తెలియజేశారు. ఎన్ సీసీ క్యాడెట్లు విపత్కర పరిస్తులలో డిఫెన్స్ లో భాగస్వామ్యులు కావాలి అంటే ఇలాంటి విషయాలు పై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల ఎన్ సీసీ క్యాడెట్లతో పాటు క్విస్ స్కూల్ ఎన్ సీసీ క్యాడెట్లు, వివిధ కళాశాలలకు చెందిన 400 మంది ఎన్ సీసీ క్యాడెట్లు హాజరయ్యారు.

## రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు చంద్రశేఖర్



**పొదిలి, పెన్ పవర్, జులై 23**

మర్రిపూడి మండలంలోని గుండ్ల సముద్రం గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం నాడు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి రైతులకు అందుతున్న విత్తనాల గురించి అడిగి తెలుసుకున్నారు వ్యవసాయ శాఖ అధికారులు రైతాంగానికి ఆసరాగా ఉండి వారికి వ్యవసాయపరంగా ఆదుకోవాలని చంద్రశేఖర్ కోరారు.


## ఎమ్మెల్యే ఉగ్ర ను కలిసిన సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

సి ఎస్ పురం గ్రామానికి చెందిన మండల జనసేన పార్టీ నాయకుడు తోట నారాయణ ఇటీవల సింగిల్ విండో డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు అలాగే నాకు సహకరించిన జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ 12వ వార్డు సభ్యులు షహనూర్ బాషా మరియు జనసేన పార్టీ నాయకులు గాజుల రవి, సంగిశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కండ్లేరు చెరువుకు నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలి -సిపిఐ డిమాండ్




**పుల్లలచెరువు పెన్ పవర్ జూలై 23**

పుల్లలచెరువు మండల కేంద్రంలోని చిన్న కండ్లేరు చెరువుకు శాశ్వత మరమ్మత్తులు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం సిపిఐ బృందం మండల అధ్యక్షుడు కందుల వెంకటయ్యకి,డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డికి అర్జీనీ అందజేసింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకుడు టి.సి.హెచ్. చెన్నయ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్టకు గండిపడి భారీగా నీరు వృథా అయిన ఘటనను గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, గండిని శాశ్వతంగా పూడ్చలేదన్నారు. ప్రస్తుతం కూడా అదే స్థలంలో నీరు లీకవుతున్నదని పేర్కొన్నారు. ఈ ఏడాది రుతుపవనాలు విస్తృతంగా కురిసే సూచనలు ఉన్న నేపథ్యంలో, చెరువు నిండితే నీటి వృథా జరిగే ప్రమాదం ఉన్నదని, ఫలితంగా ఆయకట్టు రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు కుడి,ఎడమ తూముల మర్మతులు, కట్ట మీద చిల్లకంపలను తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి ఈ చెరువును చేర్చాలన్న రైతుల ఆకాంక్షను నెరవేర్చాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ ద్వారా శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.వి. కృష్ణగౌడ్, మండల కార్యదర్శి గురునాథం, కంచర్ల గురవయ్య,రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ల గృహాలకు ఉచితంగా పీఎం సోలార్ ఘర్ కనెక్షన్లు.

***1,40,000 విలువచేసే కనెక్షన్లు ఉచితంగా ఏర్పాటు.***

***ఆసక్తిగల ఎస్సీ ,ఎస్టీల గృహ యజమానుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరణ.***



**కొమరోలు పెన్ పవర్ జూలై 23**

కొమరోలు మండలంలోని ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన గృహాల లబ్ధిదారులకు ఉచితంగా పీఎం సోలార్ ఘర్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్తు వాడకాన్ని పొదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సోలార్ ఘర్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. ఆ పథకం ద్వారా కనెక్షన్లు తీసుకో తలచిన ఓసి, బీసీ కులాలకు చెందిన గృహ యజమానులకు బ్యాంకు సబ్సిడీతో పీఎం సోలార్ ఘర్ కనెక్షన్లు మంజూరు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. ఒక కిలోవాట్ కు 30 వేల రూపాయలు, రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు, మూడు కిలోవాట్లు ఆపైన కిలోవాట్లకు 78 వేల రూపాయలు బ్యాంకు రుణాలపై సబ్సిడీ లభిస్తుందని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు కనెక్షన్ల ఉచితంగా మంజూరు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. బి సి ఓ సి కులాలకు చెందిన లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా పొందిన రుణాన్ని 10 సంవత్సరాలలోపు చెల్లించవచ్చని ఆయన చెప్పారు .మండలంలోని ఎస్సీ ,ఎస్టీ గృహాలకు లబ్ధిదారుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరిస్తున్నామని, అంతేగాక ఎస్సీ ఎస్టీల గృహాలకు కనెక్షన్లు ఏర్పాటు చేయటం వలన వారి ఇండ్ల పైకప్పులకు చదరపు అడుగుకు నెలకు ఒక రూపాయలు చొప్పున అద్దె కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని శ్రీనివాసులు తెలిపారు. కావున మండలంలోని ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన గృహ యజమానులు సోలార్ కనెక్షన్ పొందేందుకు అంగీకార పత్రాలను అందజేయాలని ఆయన కోరారు.

# పీ - 4 పథకంలో మార్గదర్శకులుగా నిలవాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం పీ - 4 పథకంలో మార్గదర్శకులుగా నిలిచి మీ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, పరిశ్రమలు, గ్రానైట్ సంఘాల ప్రతినిధులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ఎరువులు, రసాయనాలు, డైరీ ఫారాల యజమానులతో బుధవారం ప్రకాశం భవనంలో వేరువేరుగా ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ - 4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జడ్పీ సీఈవో చిరంజీవి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం, సమాజంలో అభివృద్ధిపరంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని ' బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని ' మార్గదర్శకులు ' అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయాలన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా మార్గదర్శకం చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అవసరాలను, కుటుంబాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ లో ఈ వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ఈ జాబితాను అందజేస్తామని, పరిశీలించి అవసరమైన, చేయగల సహాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు



రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జాబితాలో లేని కుటుంబాలకు కూడా సహాయం అవసరం అని గుర్తించి తమకు తెలియజేస్తే వాటిని కూడా ఇందులో చేర్చుతామని తెలిపారు. ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఇతర సహాయం ఏమైనా బంగారు కుటుంబాలకు అవసరమని గుర్తిస్తే, ఆ దిశగా సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా ముందుకు రావాలని, శక్తి మేరకు ఎన్ని కుటుంబాలనైనా దత్తత తీసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా వల్నరబుల్ ( ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ ) చిన్నారులను గుర్తించేందుకు సర్వే చేశామని ఆమె చెప్పారు. మీ ప్రాంతంలోని ఈ చిన్నారుల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా చూసేందుకు కూడా పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. మీ ప్రాంతంలోని పేదలను, మీ వద్ద పనిచేస్తున్న పేద కార్మిక కుటుంబాలను కూడా; ఆదుకునేందుకు సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని పరిశ్రమల యజమానులకు సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సహాయం చేసేందుకు కూడా ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావచ్చు అని చెప్పారు.;;బంగారు కుటుంబాల్లో అర్హులకు ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లానులో పది సూత్రాలను రూపొందించారని కలెక్టర్ తెలిపారు. పేదరిక నిర్మూలన ఇందులో ఒకటి అని చెప్పారు. పీ - 4 కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో జడ్పీ సీ.ఈ.వో. చిరంజీవి, డీ.ఈ.వో. కిరణ్ కుమార్, సీ.పీ.వో. స్వరూప రాణి, గనుల శాఖ డీ.డీ. రాజశేఖర్, జిల్లా పరిశ్రమల సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, డీ.ఎం.హెచ్.వో. వెంకటేశ్వర్లు, డీ.సీ.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఎన్.టీ.ఆర్. వైద్యసేవ జిల్లా సమన్వయకర్త హేమంత్, ఔషధ నియంత్రణ శాఖ ఏ.డీ. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఏ.పీ.ఎం.ఐ.పీ. పీ.డీ. శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**క్షయ బాధితులకు సహాయం ....**

క్షయ బాధితులకు మంచి పోషకాహారం కోసం 12 మంది గ్రానైట్ పరిశ్రమల యజమానులు రూ.2,60,000 లను విరాళముగా ఇచ్చారు. కలెక్టర్ చేతుల మీదగా జిల్లా క్షయ నివారణ అధికారి శ్రీవాణికి అందించారు. విరాళము ఇచ్చిన వారికి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు.

# రైతులు నానో యూరియాపై దృష్టి సారించాలి

## - ఎంఏఓ బి.రవికుమార్





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 23:**

రైతులు నానో యూరియాపై దృష్టి సారించాలని, ఇది పంటకు మేలుచేయడంతో పాటు, రైతుకు ఎంతో లాభసాటిగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అన్నారు. మండలంలోని దారకనిపాడు మరియు బసిరెడ్డిపాలెం రైతు భరోసా కేంద్రాల పరిధిలోని గ్రామలలో ఏవో రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏఓ రవికుమార్ నానో యూరియా గురించి వివరిస్తూ నానో యూరియా అనేది నానోటెక్నాలజీ ఆధారిత విప్లవాత్మక వ్యవసాయ-ఇన్పుట్ అని, ఇది మొక్కలకు నత్రజనిని అందిస్తుందన్నారు. సాంప్రదాయ యూరియా ప్రిల్‌తో పోల్చినప్పుడు, ఇది కావాల్సిన కణ పరిమాణం 20-50 ఎన్ఎం మరియు అంతకంటే ఎక్కువ ఉపరితల వైశాల్యం (ఒక మిమీ యూరియా ప్రిల్ కంటే 10,000 రెట్లు) మరియు కణాల సంఖ్య (ఒక మిమీ యూరియా ప్రిల్ కంటే 55,000 నత్రజని కణాలు) కలిగి ఉంటుందన్నారు. నానో యూరియా తక్కువ కార్బన్ ఉద్గారాలతో ఇంధన సామర్థ్యం కలిగిన పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియ ద్వారా ఉత్పత్తి అవుతుందన్నారు. పంట లభ్యత 80% కంటే ఎక్కువ పెరగడం వల్ల పోషకాల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, పంటలకు ఆకులపై ఎరువులుగా దీనిని ఉపయోగించడం వల్ల పంట ఉత్పాదకత 8% పెరుగుతుందన్నారు. మెరుగైన నేల,గాలి మరియు నీరు మరియు రైతుల లాభదాయకతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, ఏ.ఎం.సీ నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో వేసిన ప్రతి పంటను ఈ-నమోదు చేసుకోవాలి

**మొక్కజొన్నకు నీటి అవసరం ఎక్కువ బోర్ల లో నీరు చూసుకొని వేయాలి**

**మొక్కజొన్న వేసేప్పుడు కంపెనీ లతో పేపర్ మీద అగ్రిమెంట్ చేసుకోవాలి**

**మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

గిద్దలూరు మండలంలో గడికోట, ఉయ్యాలవాడ గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 కి సంబంధించి ఈ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని. రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి , అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర , సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. మొక్కజొన్న పంట వేసే రైతులు మొక్కజొన్న పంట సాగు కి 6-7 తడులు నీటి అవసరం ఉంటుందని , బోర్లలో నీటిమట్టం చూసుకుని సాగు చేయాలి అని సూచించారు అదేవిధంగా కంపెనీలు దగ్గర నుండి తప్పకుండా అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. కాగితం రూపంలో అగ్రిమెంట్లు తీసుకున్నప్పుడు మాత్రమే పంటలు నష్టపోయినప్పుడు రైతులకు భరోసా ఉంటుందని తెలిపారు. గ్రామ సభ అనంతరం మొక్కజొన్న, పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు . ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జాస్మిన్, భవాని , రైతులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్వామి ఆలయ ఆవరణలో షాపు లీజు హక్కుదారులు బకాయిలు చెల్లించాలి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి ఆలయ పరిధిలో ఉన్న షాపులో లీజు హక్కుదారులు తమకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు వివిధ లీజుహక్కులు అనగా కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు, ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు, పార్కింగ్ రుసుం వసూలు చేసుకొను హక్కు, తలనీలాలు, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్,పొంగలి షెడు, క్యాంటీన్, పడిబియ్యం మొదలగు వాటికి సంబంధించి 2010-2011 నుండి 2024-2025 వరకు సుమారు 30 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నందున దేవాదయశాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు ఈనెల 31వ తేదీ లోపు చెల్లించాలని కోరారు షాపు లీజు హక్కు దారులు చెల్లించన యెడల పై అధికారుల ఉత్తర్వుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మాదిగ చర్మ డప్పు కళాకారుల పోరాట సమితి

**ప్రకాశం జిల్లా ఇన్చార్జి కత్తి అనోజీరావు,**

**ఉపాధ్యక్షులు గుర్రం దానియేలు నియామకం**



**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

మాదిగ చర్మ డప్పు కళాకారుల పోరాట సమితి ఇన్చార్జిగా రాచర్ల మండలం సంగపేట గ్రామం కు చెందిన కత్తి అలియాస్ గూడూరీ అనోజీ రావు, జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రం దానియేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎం సి డి కె పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డిపోగు గురవయ్య,రాష్ట్ర అధ్యక్షులు సంద్ర పాటి కాలేబు మాదిగ లు గిద్దలూరు పర్యటనలో భాగంగా పట్టణంలోని ఒక ప్రైవేటు కార్యాలయంలో రాష్ట్ర ఎం సీ డీ కే పీ ఎస్ రాష్ట్ర సలహాదారుడు కోల ప్రసన్న ఆధ్వర్యంలో సమావేశం జరిగినది, ఈ సమావేశంలో మాదిగ చర్మ డప్పు కళాకారుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి పోగు గురువయ్య మాట్లాడుతూ హక్కుల కోసం బిక్షం ఎత్తకండి పోరాడి సాధించుకోండిఅని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సూక్తిని గుర్తు చేస్తూ డప్పు చర్మ కారుల సమస్యలపై ఆయన మాట్లాడారు, ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ చర్మ డప్పు కళాకారుల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గిద్దలూరు నియోజక వర్గం అధ్యక్షులు గా పండీటి రజనీ బాబు, గిద్దలూరు మండల అధ్యక్షునిగా గొట్టం నాగయ్య, రాచర్ల మండలం అధ్యక్షులుగా చిట్టెం భాస్కర్, అర్ధవీడు మండలం అధ్యక్షులుగా దున్న యోబు,గిద్దలూరు నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తప్పెట ఇమ్మానీయేలు,సభ్యులుగా పూసలపాటి విజయ్ కుమార్ ,కొమ్మనూరు ఎస్సయ్య ,కొమ్మునూరి పుల్లయ్య లను ఎన్నుకోవడం జరిగినది,త్వరలో కంభం, కోమరోలు, బెస్తవారిపేట మండలాల ల్లో కూడా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజనల్ అధ్యక్షులు గోన కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాన్ని సందర్శించిన మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి

రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన ఉపవిద్యాశాఖాధికారి శ్రీనివాసులు.

పచ్చ పచ్చని చెట్లు అందమైన పెయింటింగ్ తో కళకళలాడుతున్న ఎంఆర్సి భవన ప్రాంగణాన్ని చూసి ఎంఈఓ 2 వెంకటరత్నం ను అభినందించిన డిప్యూటీ.







**కొమరోలు పెన్ పవర్ జూలై 23**

కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాన్ని బుధవారం మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసులు సందర్శించి రికార్డు తనిఖీ చేశారు. బుధవారం కొమరోలు మండలంలోని ఏబీఎన్ పాఠశాలను సందర్శించి తనిఖీ చేసేందుకు శ్రీనివాసులు కొమరోలు వచ్చారు. అనంతరం ఆయన మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాన్ని సందర్శించారు .ఆ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు .కార్యాలయం లోపల, వెలుపల అందమైన పెయింటింగ్ ,జాతీయ నాయకుల , కవులు మేధావుల చిత్రపటాలను చూసి ఆయన హర్షం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయ ప్రాంగణంలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను ,పచ్చదనాన్ని, అందమైన పెయింటింగ్ లను చూసి ముగ్ధులయ్యారు. ఆ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు కార్యాలయాన్ని పచ్చదనంతో, పెయింటింగ్ లతో, ఆకర్షణీయంగా, అందంగా తీర్చి దిద్దిన మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం ను ప్రత్యేకంగా అభినందించారు. ఆకర్షణీయంగా అందంగా ఉన్న కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయం జిల్లాలోని మండలాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని డిప్యూటీ డిఇఒ శ్రీనివాసులు కోరుకుంటూ ఎంఈఓ వెంకటరత్నం కృషిని ప్రశంసించారు. ఆ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎం రవీంద్రారెడ్డి ,సిఆర్పిలు రామాంజి ,,పుల్లయ్య, ఆంజనేయులు,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 25న ఆర్థిక మంత్రి పయ్యావుల పర్చూరు పర్యటన





**ఇంకొల్లు పెన్ పవర్, జూలై 23**

ఈనెల 25 శుక్ర వారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో పర్చూరు మండలంలో పర్యటించనున్నారు. మంత్రితో కలసి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పర్యటించనున్నారు.

**పర్యటన వివరాలు**

ఉదయం 9.30 గంటలకు పర్చూరు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఉదయం 9.45 గంటలకు పర్చూరు బొమ్మల సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు.

అనంతరం ఉదయం 10 గంటలకు బొమ్మల సెంటర్ నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

ఉదయం11:00 గంటలకు పర్చూరు నెహ్రూ కాలనీలో సుమారు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభిస్తారు.

ఉదయం11.30 గంటలకు నాగులపాలెంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని రూ. 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన లను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 12.00 పర్చూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 145 మందికి రూ 83, 85,313 చెక్కులను మంత్రితో కలిసి అందజేస్తారు.

అనంతరం రూ.4 కోట్ల శ్రీనిధి బ్యాంక్ లింకేజీ రుణాలను అందజేస్తారు. అనంతరం పర్చూరు మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తారు. పొగాకు కొనుగోలు తీరును పరిశీలించి రైతులతో ముచ్చటిస్తారు.

మధ్యాహ్నం1.15 పర్చూరు మార్కెట్ యార్డ్ లో లంచ్ విరామం.

76

బేస్తవారిపేట మండలంలో యూరియా కొరత లేదు

బేస్తవారిపేట వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్

**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 23**

బేస్తవారిపేట మండలంలో రైతులకు అవసరమైన యూరియా ఆర్ఎస్కే కేంద్రాల్లో నిల్వ ఉందని, రైతులు యూరియా దొరకడం లేదని ప్రచారం చేస్తున్నారని అలాంటి అపోహలు రైతులు నమ్మవద్దని బేస్తవారిపేట వ్యవసాయ అధికారి తెలిపారు.బుధవారం మండలంలోని అక్కపల్లి మరియు పి వి పురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బేస్తవారిపేట మండలంలో యూరియా కొరత లేదని రైతులు వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రాలకు వెళ్లి తెచ్చుకోవాలని తెలియజేసినారు. మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనాత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేసినారు. అలాగే ఎరువుల దుకాణాల నందు విత్తనములు ఎరువులు పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి రసీదులు పొందవలెనని అలా తీసుకున్న మసీదులను మరియు ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద మన ప్రకాశం జిల్లా కు వరి కంది ఎండుమిరప మినుము సజ్జ పైర్లు ఎంపిక కావడం జరిగిందని కావున పై పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఉద్యానవన విస్తరణ అధికారి చిన్న శేషగిరి మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ 90% రాయితీపై సరఫరా చేస్తున్నారని 10 ఎకరాల పొలం కలిగిన పెద్ద రైతులకు కూడా 90 శాతం రాయితీ వర్తిస్తుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ ఆది గణేష్ ఆర్ ఎస్ కె సిబ్బంది , సత్యనారాయణ,మరియు గ్రామ రైతులు



# ఇన్ స్పైయిర్ సైన్సు ప్రదర్శనలకు రిజిస్ట్రేషన్లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

ఇన్స్పైయిర్ సైన్సు ప్రదర్శనలకు విద్యార్థులను రిజిస్ట్రేషన్ చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి కోరారు బుధవారం ఆయన సి ఎస్ పురం,అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ముండ్లపాడు, చింతలపాలెం, అరివేముల ప్రాథమిక పాఠశాల లను తనిఖీ చేశారు సెప్టెంబర్ 15వ తేదీలోగా ఇన్ స్పైయిర్ సైన్సు కార్యక్రమాలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు నమోదు చేయాలని, ఈ ఏడాది 6వ తరగతి నుండి 12వ తరగతి చదివే విద్యార్థులతో నమోదు చేయవచ్చన్నారు మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు,టేస్ట్ రిజిస్టర్లు,టిఎంఎఫ్ రిజిస్టర్లు, శానిటరీ నాప్కిన్ రిజిస్టర్లులలో ఖచ్చితమైన వివరాలు మాత్రమే పొందుపరచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉంటే విజయం మీదే

## దర్శి సిఐ వై.రామా రావు





**దర్శి జులై 23 పెన్ పవర్**

సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు మరియు తాళ్ళూరు మండలాలలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లను విస్తృతంగా సందర్శిస్తూ దర్శి సిఐ వై.రామా రావు విధ్యార్థులకు మంచి, చెడుల మీద అవగాహన కల్పించినారు. విద్యార్థులూ! మీరు మంచి క్రమశిక్షణతో, ఆచరణతో ముందుకు సాగితే విజయం తప్పకుండా మీదే అవుతుంది. మీరు సమాజం పట్ల జాగ్రత్తగా ఉండాలి. అందరూ మనసుపూర్వకంగా, మంచిగా ప్రవర్తించరు. అందుకే "గుడ్ టచ్ %--% బ్యాడ్ టచ్" అనే తేడా తెలిసి ఉండాలి. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే, ఎవరైనా మిమ్మల్ని తాకే ప్రయత్నం చేస్తే "డోంట్ టచ్" అని ధైర్యంగా చెప్పండి. వెంటనే తల్లిదండ్రులకు, టీచర్లకు చెప్పండి. గొప్ప వ్యక్తుల జీవితం నుంచి నేర్చుకోండి %--% వారిలా మీరు కూడా మంచి లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి ముందుకు వెళ్లండి. ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు జరుగుతుంటాయి. నమ్మకంగా కనిపించినా అందరినీ నమ్మకూడదు.జాగ్రత్తగా ఉండాలి. మీకు మీ హక్కులపై, చట్టాలపై అవగాహన ఉండాలి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, ఓటీపీ చెప్పకండి, ఫేక్ లింకులు తాకకండి, ఫేక్ లోన్ యాప్స్ డౌన్లోడ్ చేయకండి, డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే కాల్స్/మెసేజ్లను నమ్మవద్దు, బ్యాంక్ పేరుతో వచ్చిన మెసేజ్ నిజమైనదా కాదా పరిశీలించండి,సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ లో మోసాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి. మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి, చదువుకు, భవిష్యత్తుకు ప్రమాదకరం. దానివల్ల జీవితమే నాశనం కావచ్చు. దూరంగా ఉండండి. రోడ్డుపై సురక్షితంగా ఉండాలి, మైనర్లు వాహనాలు నడపకూడదు, హెల్మెట్, సీట్బెల్ట్ తప్పకుండా వాడాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 112 కాల్ చేయండి వెంటనే పోలీస్ సాయం అందుతుంది, యువత మీరు సమాజానికి ఆస్తి అవ్వాలి. మీ మంచినడవడితో మీరు సమాజానికి ఆదర్శంగా నిలవాలి. టెక్నాలజీని జాగ్రత్తగా వాడండి, సరిగ్గా వాడితే మీకు ఉపయోగపడుతుంది. కానీ జాగ్రత్తలేకుండా వాడితే మోసపోవచ్చు, జాగ్రత్త అని తెలిపినారు.

# ఉలవపాడులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం





**ఉలవపాడు పెన్ పవర్, జూలై 23**

మండల కేంద్రమైన ఉలవపాడు లో దర్గా సెంటర్ పరిధిలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ జగన్మోహన్ రెడ్డి పాలనకు చంద్రబాబు పాలనకు తారతమ్యం గుర్తించాలని ప్రజలను కోరారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ప్రతి గడపను తాకాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్న పోతురాజు , పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోకల కొండయ్య , పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ , రాష్ట్ర పార్టీ బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేష గంగిరెడ్డి , కందుకూరు రూరల్ మండలాధ్యక్షుడు ఈదర రమేష్ , వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు మద్దసాని నవీన్, నియోజవర్గ ఎంప్లాయిస్, పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం , నియోజవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి , ఎంపీటీసీ రాధా మాధవి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జంపని అనురాధ , చేజర్ల వెంకట్రామిరెడ్డి, నిశాంత్ రెడ్డి, రాపూరి జాలరావు, రాయపాటి శివయ్య, సీతారాం రెడ్డి , రవీంద్రారెడ్డి , అమ్మనబ్రోలు శ్రీనివాస్ , చలంచర్ల శ్రీనివాసులు , సన్నీ బోయిన సుధాకర్ , మానం సుబ్బారావు , ఎర్రజొన్న మాధవరావు , దస్తగిరి , తాటితోటి ప్రకాశం , సోషల్ మీడియా ఆలూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ముండ్లపాడు మోడల్ పాఠశాలలో విన్నూత రీతిలో విద్యాబోధన

## ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ రాజాల కొండారెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 23**

మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి విన్నూత విధానాలతో నూతన యు ఆకారం తరగతి గదిలో విద్యాబోధన అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు బుధవారం పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు ఆకారంలో ఏర్పాటైన తరగతి గది ద్వారా విద్యార్థులకు పరస్పర సంభాషణతో బోధనకు అనుకూలంగా ఉండేలా , విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా కొత్త దిశను సూచిస్తుందని అన్నారు ఈ తరహా గది ఏర్పాటు చేయడం ద్వారా బోధన ఒక వైపు నుండి మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థికి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరిచే అవకాశం లభిస్తుంది విద్యార్థులు ఓపికగా వినడం, సమాధానం చెప్పడం చర్చించడం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని, యు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు ఒకరినొకరు చూస్తూ బోధనలో భాగస్వాములవడం ద్వారా విద్యార్థులకు చదువుపై జ్ఞానము ఆత్మవిశ్వాసం, అనుసంధానం మరింత గా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు సమకాలీన విద్యావిధానానికి అనుగుణంగా రూపొందించిన ఒక ముందడుగు అని పేర్కొన్నారు ఈ సందర్భంగా బ్యాక్ బెంచ్ కి సెలవు ఇచ్చి విన్నూత రీతిలో విద్యాబోధన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య, ఉపాధ్యాయులు నన్నసాని గాంధీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఖరీఫ్ సీజన్ కు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి





**పొన్నలూరుపెన్ పవర్ జులై 23**

మండలంలోని రావులకొల్లు ఉప్పలదిన్నె గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రాము మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకూ పంట నమోదు కార్యక్రమం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని సూచించారు . ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలియజేసారు. రాష్ట్రప్రభుత్వం 2025-26 సం,, ఖరీఫ్ సీజన్ కి గాను,పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించింది,,(క్వింటాలు) వరి సాధారణం రూ.2360.00 , వరి ఏ గ్రేడ్ రూ.2389.00 , కంది 8000.0, పెసర 8768.00, మినుము 7800.00,నువ్వులు 9846.00 ప్రొద్దుతిరుగుడు 7721.00, సజ్జ 2775.00 జొన్న 3699.00, మొక్కజొన్న 2400.00 వేరుశనగ 7263.00 ,, కావున రైతులు నీటి వసతినీ బట్టి పైన తెలియపరచిన పంటలను సాగు చేసి మంచి ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు, మండలంలో సాగు చేసే పంటలకు ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని (ఎకరాకు) వరికి రూ.860.00 కంది రూ .430.00 , సజ్జ రూ.156.00 మినుము రూ .205.00 నువ్వులు రూ .180.00 మరియు ఎర్ర మిరపకు రూ.4500.00 దీనికి సంబంధించి ప్రకాశం జిల్లాలో ఇ సి ఐ సి లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అనే ఇన్సూరెన్స్ కంపెనీకి రైతులు మీ ప్రీమియం జూలై 31లోపల, వరికి మాత్రం ఆగస్టు 15తేదీ లోపల ప్రీమియం చెల్లించాలని తెలియజేసారు.పొన్నలూరు పశు వైద్యాధికారి డాక్టర్ పి.శివరామ క్రిష్ణ మాట్లాడుతూ పశు పోషకులకు పశువులలో వచ్చు వ్యాధులు గురించి మరియు వివిధ పథకాలు గురించి వివరించారు.ఉద్యానవన శాఖ అధికారిని పి.విష్ణుప్రియ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి కూరగాయలు, పండ్లు మరియు పూల తోటల పెంపకానికి 40శాతం రాయితీ వస్తుందని, అలాగే పండ్ల తోటలు గల రైతులకు సేద్యపు కుంటలు మల్చింగ్ రాయితీ తో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఉన్నాయని, 10ఎకరాల లోపు రైతులకు 90 శాతం డ్రిప్ మరియు 5ఎకరాల లోపు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ తో డ్రిప్ అందుబాటులో ఉన్నాయని కావున కావలసిన రైతులు అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.తదుపరి నువ్వు పంటను పరిశీలించి వేపనూనె 10మి.లీ మరియు క్లోరో పైరిఫాస్ 2.5 మి.లీ.ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసి మొదటి దశ పురుగులు రాకుండా నివారించి పైరును కాపాడుకోవచ్చని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రావులకొల్లు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.నాగమల్లేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , గ్రామ పశు వైద్య సహాయకులు నవనీత ఉప్పలదిన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్.ఇమ్రాన్ నజీర్, గ్రామ పశు వైద్య సహాయకులు షేక్ మోబిన రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు తరిమేసింది మీరే

**రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు -ప్రభుత్వం 4500 ఎకరాలు మాత్రమే సరిపోతుంది అని కలెక్టర్ చెప్పింది వాస్తవం కాదా**

**20,000 ఎకరాలు తీసుకుంటున్నారని వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు ఎందుకు చెబుతున్నారు**

**వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో రోడ్లు వేసింది మా ప్రభుత్వమే**

**పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వటం వైసీపీ నాయకులకు ఇష్టం లేదా -నెల్లూరు జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





**కందుకూరు పెన్ పవర్, జూలై 23:**

జిల్లాకు వచ్చిన పరిశ్రమలను జే టాక్స్ పేరుతో తరిమివేసిన మాట వాస్తవం కాదా అని వైసిపి ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు నిలదీశారు. నెల్లూరు లో బుధవారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎండి ఫరూక్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి జిల్లా ఇతర శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జిల్లాకు వచ్చిన పరిశ్రమలన్నిటిని బెదిరించి పంపించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో 2018లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాకు వచ్చిన భారీ పరిశ్రమ ఏపీపి తరిమివేసినది మీ వైసిపి ప్రభుత్వమే కదా అని ఘాటుగా విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రాష్ట్రానికి జిల్లా కి భారీ పరిశ్రమలు వస్తున్నాయని, అది చూసి ఓర్చుకోలేని వైసిపి ప్రభుత్వం ఏదో విధంగా బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంతంలో మొత్తం 19 గ్రామాలు ఉండగా 3 గ్రామాల్లో కేవలం 4,500 మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుందని, మూడు పంటలు పండే భూములు జోలికి వెళ్ళబోమని జిల్లా కలెక్టర్ తెలియజేశారని ఎమ్మెల్యే తెలిపారు.కానీ వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు రైతులు తప్పుదోవ పట్టించేందుకు ప్రభుత్వం 20,000 ఎకరాలు తీసుకుంటుందని రైతుల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ కేటాయిస్తే కనీసం వారికి మౌలిక వసతులు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కాలనీలో నూతనంగా సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించామని తెలిపారు.కరేడు ప్రాంతంలోని రైతులు వారికి నచ్చిన చోట ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించి అన్ని మౌలిక వసతులు కల్పించాక మాత్రమే పరిశ్రమల కోసం ప్రభుత్వం భూమి తీసుకుంటుందని తెలియజేశారు.స్థానికంగా భూమి ఇచ్చిన రైతులకు ఏటువంటి నష్టం జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చర్చించి నష్టపరిహారం ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, ముందుగా స్థానిక నిరుద్యోగ యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో విషయంలో జిల్లా వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏ జిల్లా కిందికి వస్తుందో తెలియని విధంగా ఆరోగ్యశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారని, ఈ విషయంలో స్థానికంగా హాస్పిటల్లో ఇబ్బందులు నెలకొంటున్నాయని ఎమ్మెల్యే ఎమ్మెల్యే అధికారులు దృష్టి తీసుకెళ్లారు.ప్రభుత్వం విడుదల చేసిన ఆశా వర్కర్ల నోటిఫికేషన్ విషయంలో రెండు జిల్లాల అధికారులు తమ పరిధి కాదంటూ కాలయాపన చేస్తున్నారని వైద్యశాఖ అధికారులు తీరును విమర్శించారు. మొత్తం మా నియోజకవర్గంలో 23 ఆశా వర్కర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో ప్రభుత్వం పేదల కోసం నిర్మించే కాలనీ ఇళ్ల విషయంలో ఎస్సీ కాలనీలో పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆక్స్ ఫర్డ్‌లో గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్,జూలై 23**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం బాలికలకు అవగాహన కల్పించుటకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మధ్య తారతమ్యములను తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కందుకూరు టౌన్ ఎస్.ఐ శివ నాగరాజు మాట్లాడుతూ నైతిక విలువలు దిగజారిన ప్రస్తుత రోజుల్లో మైనర్ బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మీద అవగాహన కలిగి ఉంటే వేదింపులకు గురికాకుండా జాగ్రత్త వహించవచ్చని బాలికలకు తెలియజేశారు.అలాగే బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ బాలికలకు అసౌకర్యంగా ఏం జరిగినా వెంటనే తల్లిదండ్రులకు, మేనేజ్మెంట్ వారికి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ డి.శశికళ జ్యోతి,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు హామీలు అమలు ఎక్కడ



**కందుకూరు పెన్ పవర్ జూలై 23:**

కందుకూరు పట్టణంలో కోట కట్ట వీధిలో పెద్దఎత్తున బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో రీకాలింగ్ మోసాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టోలో హామీలను అమలు చేయకుండా చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక్కొక్క కుటుంబం ఎంత నష్టపోయిందో వివరాలను సేకరించారు. ప్రతి గడపలో మహిళలు ఎదురేగి చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను నమ్మి మోసపోయామని సంవత్సరంనర అయినా కూడా మూడు సిలిండర్లో ఒక్కటే దక్కుదల తప్ప ఏమి ఒక్క పథకం అమలు కాలేదు అని ఆడబిడ్డ నిధి 1500 కు మహిళల నెత్తిన శఠకోపం పెట్టారని ఆవేదనతో తెలియజేశారు.చంద్రబాబు నాయుడు మోసాలకు ప్రతినిధి అయితే జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడం అని ఇచ్చిన పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. ఇచ్చిన మాట అమలు చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడుకి లేనేలేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ఇచ్చిన వాగ్దాలను, హామీలను అమలు చేయలేక, ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను క్యూఆర్ కోడ్ తో ప్రజలకు వివరిస్తూ కందుకూరు పట్టణంలోని 6 వ వార్డు కోటకట్ట వీధిలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, ఈదర రమేష్,తోకల కొండయ్య, గణేశం.గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్,రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, వల్లూరి కోటేశ్వరరావు, యరమల నాగభూషణం,ఉచ్చులూరి రవీంద్ర,పెయ్యల వెంకట రమేష్, షేక్.సందాని,దండే. రాజేష్ కూరపాటి వెంకట్రామిరెడ్డి, తలపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, షేక్ రహీం, దండే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్య రక్షణ పద్ధతులను పాటించాలి

**మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, జూలై 23**

రైతులు ఆధునిక సస్య రక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు బుధవారం నాడు మండలంలోని సూదనగుంట, తుమ్మగుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం జరిపారు రైతులు తాము సాగు చేసే పంటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు వ్యవసాయపరంగా ఎటువంటి ఇబ్బందులు గాని, సమస్యలుగానే ఎదురైతే వాటిని వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు అనంతరం ఖుషీ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు, ఉద్యానవన సహాయకురాలు శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



## కరేడు భూ సేకరణ పై డిఆర్సిలో రచ్చ రచ్చ





**కందుకూరు పెన్ పవర్, జూలై 23**

కరేడు భూ సేకరణపై ఎమ్మెల్సీ ఎమ్మెల్యేల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. కందుకూరు నియోజకవర్గం లోని ఉలవపాడు మండలంలోని కరేడు భూసేకరణ అంశంపై బుధవారం నెల్లూరు డి ఆర్ సి సమావేశం అరుపులు కేకలతో దద్దరిల్లింది. 20వేల ఎకరాలు భూసేకరణకు జీవోలు జారీ చేశారని ఎమ్మెల్సీ తూమాటి మాటలతో డిఆర్సి సమావేశం అరుపులు కేకలతో దద్దరిల్లింది. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కరేడు రైతులకు జరిగే అన్యాయంపై మాట్లాడుతుండగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడ్డుకున్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోక్యం చేసుకుని నీ హద్దులో ఉండు.. డోంట్ టాక్' అంటూ తూమాటిపై మండిపడ్డారు. మంత్రి ఆనం, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ సైతం ఎమ్మెల్సీ తూమాటి పై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలే మాట్లాడుతారా ఎమ్మెల్సీలను మాట్లాడనీవ్వరా? ఇక్కడ మాట్లాడనివ్వడానికి అవకాశం ఇవ్వకపోతే మాకు వేరే వేదికలు ఉన్నాయి ఇబ్బంది ఏమి లేదు మా ప్రాంత రైతులను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు అని ఎమ్మెల్సీ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అన్యాయం తలపెడితే ఆ నరసింహస్వామే కాపాడుకుంటాడు' అంటూ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అధికార పార్టీపై మండిపడ్డారు. జిల్లాలో 7 నియోజకవర్గాలు ఉంటే కందుకూరులోనే కంపెనీల కోసం 20 వేల ఎకరాలు తీసుకోవడమేమిటని నిలదీశారు. ప్రజలకు ఏదైనా జరిగితే పైన మాలకొండ నరసింహస్వామి, కింద సింగరాయకొండ నరసింహస్వామి కాపాడుకుంటారంటూ ధీమా వ్యక్తం చేశారు. కరేడు భూసేకరణ అంశంపై ఎందుకు మాట్లాడుతున్నారని కేవలం ఇరిగేషన్ పైనే మాట్లాడాలని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ తూమాటి మాధవరావు డి ఆర్ సి మీటింగ్ నుంచి వాకౌట్ చేశారు. కరేడు భూ సేకరణపై తూమాటి మాట్లాడుతుండగా ఎమ్మెల్యేలు ఇంటూరి, సోమిరెడ్డి, కాకర్ల సురేశ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. భూసేకరణ అంశంపై మాట్లాడేందుకు వీలులేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేయడంతో నిరసనగా తూమాటి వాకౌట్ చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, జూలై 23:**

ప్రజలకు జవాబుదారీతనంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పట్టణంలోని 19 వ వార్డులో బుధవారం సాయంత్రం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తొలి ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు ఎమ్మెల్యే వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వార్డులోని ప్రతి ఇంటింటికి వెళుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, ఏవైనా కారణాలతో ప్రభుత్వ పథకాలు రానిచో తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచో ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, సొంత స్థలం ఉండి ఇల్లును నిర్మించబడిన వారికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు నిర్మిస్తామని, స్థలాలు లేనివారు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం, దీపం పథకం ద్వారా ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతుల పెట్టుబడికి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా త్వరలో రైతుల ఖాతాలోకి నగదు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్, వార్డు నాయకులు దండే శ్రీనివాసరావు, ముస్తాక్, మసూద్, హర్షత్, దండే ఏడుకొండలు, మద్దిశెట్టి రవి గంటా శ్రీకాంత్ దండే సునీల్ నారిశేట్టి బాలమోహన్, తిరుమల శెట్టి ప్రసాద్, ఫాజల్ పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, కొత్తూరు వెంకట సుధాకర్, అల్లం వెంకటేశ్వర్లు, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మధిర మధు, బెల్లం వెంకటేశ్వర్లు, దివి కొండయ్య దివి శ్రీను, షేక్ రూబీ, జియావుద్దీన్, ఘట్టమనేని సుబ్బారావు, కల్లూరి శైలజ, కంసాని మయూరి, ద్రాక్షాయని, ఎస్తేరమ్మ పార్వతి, రత్తమ్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ



**కందుకూరు పెన్ పవర్, జూలై 23**

పట్టణంలోని 22వ వార్డు సుల్తాన్ మొహిద్దిన్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో వై కాంట్ సంస్థ ద్వారా విద్యార్థులకు 100 రాత పుస్తకాలు, 20 పలకలు పంపిణీ చేశారు. పుస్తకాలు, పలకలను కందుకూరు మండల విద్యాశాఖ అధికారులు అజయ్ బాబు, సుబ్బారెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమయపాలన మంచి నడవడిక వల్ల మనం అందరిని ఆకర్షించాలని కోరారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కర్యక్రమములో టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ముస్లిం మైనారిటీ సెల్ షేక్ రఫి, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ వహాబ్, ఉపాధ్యాయురాలు సుజత పాల్గొన్నారు. వై కాంట్ సంస్థ ప్రతినిధులు బాల భాస్కర్, వనజా లకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ నియోజక వర్గ మహాసభలను జయప్రదం చేయండి



**వలేటివారిపాలెం పెన్ పవర్, జూలై 23:**

ఈనెల 25న సిపిఐ కందుకూరు నియోజకవర్గ 4వ మహాసభ జరుగుతుందని ఈ మహా సభలను విజయవంతం చేయాలని కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా బుధవారం వలేటివారిపాలెం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ నియోజకవర్గ మహాసభ శుక్రవారం ఉదయం 10 గంటలకు పామూరు రోడ్డులోని లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఈ ప్రదర్శనలో పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. నెల్లూరు జిల్లా మహాసభలు ఆగస్టు మూడు, నాలుగు తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగుతాయని, సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలు నగరంలో జరుగుతున్న ఉన్నాయని రాష్ట్ర, జిల్లా మహాసభలను సైతం విజయవంతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ మహాసభలకు నియోజక వర్గంలో అన్ని మండలాల నుండి సిపిఐ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు విరివిరిగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర మహాసభలు సందర్భంగా శాఖ, మండల, నియోజకవర్గ, జిల్లా మహాసభలు పూర్తి చేసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, నాయకులు బాల బ్రహ్మాచారి, కే మురళి, సిపిఐ వలేటి వారి పాలెం శాఖ సభ్యులు పిన్నిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఒక ప్రక్క వర్షపు జల్లులు మారోప్రక్క పూలవర్షం జల్లులు

ఇంకొప్రక్క మహిళ మంగళహారతులు -జోరు వర్షం సైతం లెక్కచేయకు సుపరిపాలన లో తొలడుగు లో ముత్తుముల పర్యటన

కూటమి ప్రభుత్వం సుపరిపాలనలతో సమృద్ధిగా వర్షాలు : ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

నిండు కుండలా శ్రీశైలం ,నాగార్జునసాగర్ , ప్రకాశం బ్యారేజి డ్యాం లు

వరుణ దేవుడి కరుణా కటాక్షాలు ఏ పి పై ఉన్నాయి -ఎమ్మెల్యే ముత్తుముల









**గిద్దలూరు పెన్ పవర్ జులై23**

కూటమి ప్రభుత్వం సుపరిపాలన చూసి వరుణ దేవుడు కూడా వర్షాలు కురిపిస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు . గిద్దలూరు మండలం సంజీవరాయుని పేటలో జోరు వర్షంలో సైతం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నిర్వహించారు. బుధవారం నాడు గిద్దలూరు మండలంలోని దొడ్డంపల్లె, ఓబుళాపురం, సంజీవరాయుని పేట గ్రామాలలో పర్యటించిన అశోక్ రెడ్డి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వైసీపీ పార్టీ పై వ్యంగాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు పడవని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. పూర్వం సుపరిపాలన అంటే సమృద్ధిగా వర్షాలు కురవడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ లు నిండి పోయి నిండు కుండలా ఉన్నాయని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతన్నలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం, అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు రూ.5 కే కడుపునిండా భోజనం పెట్టే కార్యక్రమం తల్లికి వందనం పథకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి 15 వేలు నగదు జమ చేయడం జరిగిందని ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం మహిళల కోసం సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని ,అన్నదాత సుఖీభవ కింద ఈ నెలఖరికి ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.7,000 అందిస్తామని మూడు విడతలో మొత్తం రూ 20 వేలు అందిస్తున్నామని నిరుద్యగులకు నిరుద్యగ భృతి ఇవ్వబోతున్నరని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి పాలన తో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని అన్నారు. నాడువైఎస్సార్ సీపీ జగనే మానమ్మకం అనే స్టిక్కర్ను ప్రతి ఇంటిగోడకు అంటించి తనను నమ్మ మన్నాడని కానీ జగన్ను నమ్మినవారంత జైల్ పాలౌతున్నారని ఎద్దేవాచేశారు. జగన్ అంటే జైల్ అని ఆపార్టీవారే భయపడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుండి నాటి కంపును శుభ్రం చేసుకుంటూనే , సంక్షోభం లో కూడా సంక్షేమం , అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమికి దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు వైఎస్సార్ సిపిని నమ్మబోరని అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మండల బీసీ నాయకులు నంది శ్రీనివాసులు, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సంగన ప్రతాప్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వినుకొండ చిన్న, షేక్షావలి, తాటగిరి శ్రావణ్, ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

# ఉలవపాడులో ఇంటింటికీ బాబు ష్యూరిటీ

- మోసం గ్యారంటీ కార్యక్రమం.
- క్యూఆర్ కోడ్ తో కరపత్రాలు పంపిణీ.





**ఉలవపాడు, పెన్ పవర్, జులై 23**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయినదని, వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనలతో మండల వైసీపీ మరియు నియోజకవర్గ నాయకుల సమక్షంలో మండల కేంద్రమైన ఉలవపాడులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం దర్గా సెంటర్ మరియు కరేడు రోడ్ నందు బుధవారం నిర్వహించడం జరిగినదని మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగి క్యూఆర్ కోడ్ తో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక పూర్తి హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేశారని వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోకల కొండయ్య , పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర పార్టీ బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేష గంగిరెడ్డి, కందుకూరు రూరల్ మండలాధ్యక్షులు ఈదర రమేష్, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు మద్దసాని నవీన్, నియోజవర్గ ఎంప్లాయిస్ మరియు పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాము, నియోజవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ రాధా మాధవి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జంపని అనురాధ, చేజర్ల వెంకట్రామిరెడ్డి, నిశాంత్ రెడ్డి, రాపూరి జాలరావు, రాయపాటి శివయ్య, సీతారాం రెడ్డి, రవీంద్రారెడ్డి, అమ్మనబ్రోలు శ్రీనివాస్, చలంచర్ల శ్రీనివాసులు, సన్నీ బోయిన సుధాకర్, మానం సుబ్బారావు, ఎర్రజొన్న మాధవరావు, దస్తగిరి, తాటితోటి ప్రకాశం, సోషల్ మీడియా ఆలూరి మధు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు అవగాహన కల్పించిన ఎస్సై నరసింహారావు





**బేస్తవారపేట, పెన్ పవర్ జులై 23**

బేస్తవారిపేట పట్టణంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై విద్యార్థులకు వివరించి చెప్పారు. తమ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన లేదా చెప్పరాన్ని ప్రదేశంలో తాకేందుకు ప్రయత్నించిన వెంటనే మీ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలపాలని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్ఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతి, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...

- రెండు దేవాలయాల పునర్నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరు
- చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయానికి రూ. 1,33,33,000
- గంగవరం శ్రీ భీమలింగేశ్వర ఆలయానికి రూ. 66,67,000
- ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**మార్టూరు ఒంగోలు, పెన్ పవర్ జూలై 23**

పర్చూరు నియోజకవర్గంలో చిన్నగంజాం సీతారామస్వామి ఆలయం, ఇంకొల్లు మండలం గంగవరం భీమేశ్వరాలయం పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 2 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఎండోమెంట్ కమిషనర్ కామన్ గుడ్ ఫండ్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో చిన్నగంజాం మండల నాయకులు ఎమ్మెల్యే ఏలూరి ని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు రూ. 2,00,00,000 అంచనాలు రూపొందిస్తూ ప్రభుత్వానికి పంపారు.దీంతో ప్రభుత్వం సిజిఎఫ్ ఫండ్ కింద రూ. 1,33,33,000 మంజూరు చేసింది. అలాగే ఇంకోలు మండలం గంగవరం గ్రామంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనుల రూ. 1,00,00,000 అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపగా రూ. 66,67,000 ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం మోటమర్రి రామ సుబ్బా రావు ను ఆలయానికి సింగిల్ ట్రస్టీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కనిగిరి అభివృద్ధికి సేవకుడిగా పనిచేస్తా

సంక్షేమం అభివృద్ధి ప్రధాన ధ్యేయం -ప్రజా సమస్యలు ఇంటింటికీ పర్యటన

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర





**పీసీపల్లి పెన్ పవర్ జూలై 23**

కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఒక సేవకుడిగా పనిచేస్తానని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకోవటానికి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పీసీపల్లి మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. వృద్ధులు దివ్యాంగులకు పెన్షన్లు పెంచి వారు గౌరవంగా జీవించేలా చేశారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఉన్న పిల్లలందరూ చదువుకునేలా మార్గం చూపారని తెలిపారు ఇలా అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిచ్చేలా సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమల చేస్తున్నారన్నారు. పెద అలవలపాడు గ్రామస్తులు తమ గ్రామంలో నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా రాబోయే ఆరు నెలలలో నేటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీ 4 కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు కింది స్థాయిలో ఉన్న కుటుంబాలను దత్తత తీసుకునే ఆలోచనతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని పేదలను ఆదుకునే మిషన్ పీ 4 చరిత్ర సృష్టించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ ఉష ఎంపీడీవో హనుమంతరావు మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు ఇన్చార్జి ఏపివో జహంగీర్ భాష పంచాయితీ రాజ్ ఏఈ తిరుపాలయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మండల అధికారులు పిఎసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య జనసేన మండల పార్టీ అధ్యక్షులు రాజు పువ్వాడి నాగరాజు నాగోతి శ్రీనివాసులు తెలుగు యువత అధ్యక్షులు నాగేంద్రబాబు వీరపనేని పెద్దన్న మహేంద్ర మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 23**



సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు చెక్కుల రూపంలో బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వసంత లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కష్టాలను గుర్తించి అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు భరోసా కలుగుతోందని అన్నారు.పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించటం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ.9,93,201 చెక్కులు పంపిణీ చేసినట్లు తెలియచేసారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.తమ ఆర్థిక కష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాబురావు,టీడీపీ నాయకులు బాషాపతి నాయుడు, భీమాంజనేయ రెడ్డి పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెల్లో అసిస్ట్ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంప్





**పుల్లలచెరు పెన్ పవర్ జూలై 23**

పుల్లలచెరువు మండలం రాచకొండ పంచాయతీ ఉమ్మడివరం చెంచు గిరిజన గ్రామాల్లో బుధవారం అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ, ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో ఆధార్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా వందలాది మంది గిరిజనులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం ద్వారా, వారు సంక్షేమ పథకాలకు అర్హులుగా మారారు.ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ ఆత్మ మాట్లాడుతూ,దేశ అభివృద్ధిలో గిరిజనులు కూడా భాగస్వాములే. కానీ ఆధార్ లేని వారి పరిస్థితి విచారకరం. రేషన్, పెన్షన్, విద్య, వైద్య సహాయం వంటి ప్రాథమిక సేవల నుంచి వారు విరక్తులవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈ శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ శిబిరాల్లో కొత్త ఆధార్ నమోదు, ఫోటో/బయోమెట్రిక్ అప్‌డేట్, చిరునామా సవరణ వంటి సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడ్డాయి. సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది.తహసీల్దార్, ఎంపీడీవో అధికారులు శిబిరాల నిర్వహణను సమీపం నుండి పర్యవేక్షించగా, ఆదివాసీ పెద్దలు ఈ సేవలను ప్రశంసిస్తూ ఇలాంటివే మమ్మల్ని భారతీయులుగా గుర్తించే కార్యక్రమాలు అని వ్యాఖ్యానించారు.ఈ శిబిరం ఒక ప్రారంభం మాత్రమేనని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ఆధార్ సేవలను విస్తరించాలని, ప్రతి పౌరుడికీ ప్రాథమిక హక్కులు సమానంగా చేరాలన్నదే గిరిజనుల ఆకాంక్షగా ఉంది.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఎఫ్‌సీ హనుమంతరావు, అసిస్ట్ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 23**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం స్థానిక ఎన్జీవో కాలనీలో రూ.11 లక్షల జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుందని, నరసరావుపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో స్టార్ 1 ర్యాంకు సాధించడం గర్వకారణమని తెలిపారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేనల సమిష్టి కృషి వల్ల ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఆత్మరక్షణ. పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ.



**పెన్ పవర్, గుంటూరు, జులై.23**

సిమ్స్ కాలేజీ నందు విద్యార్థినులకు ఆత్మరక్షణ సెమినార్... గుంటూరు నందు గల ది పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ మహ్మద్ సంధాని ఆధ్వర్యం లో సిమ్స్ కాలేజ్ నందు విద్యార్థినులకు ఆత్మరక్షణ మెళకువలను మరియు దాని అవసరాన్ని గురించిన సెమినార్ గురువారం సిమ్స్ కాలేజీ లో జరిగినది. ఈ కార్యక్రమంలో సిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

## కొత్తమాజేరుకు రాకపోకల పునరుద్దరణకు అధికారుల చర్యలు

### కొండ రాళ్లు తెచ్చే ప్రయత్నంలో ఆర్ అండ్ బీ అధికారులు మరోవైపు విస్తృతంగా గుర్రపు డెక్క తొలగింపు చర్యలు





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామానికి రాకపోకల పునరుద్దరణకు అధికారులు చర్యలు చేపట్టారు. గుండేరు మేజర్ డ్రైనేజీలో ఎగువ నుంచి కొట్టుకు వస్తున్న ముంపు నీరు మళ్ళింపు, గుర్రపుడెక్క తొలగింపు చర్యల నేపథ్యంలో ఒరవడికి వంతెన అప్రోచ్ రోడ్డు కింద ఊళ పడి భారీ గండి పడింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో ఆర్.అండ్.బీ అధికారుల పర్యవేక్షణలో ఈరోజు సాయంత్రం మెటీరియల్ తెచ్చి గండి పూడ్చనున్నారు. కొండ రాళ్ల తరహా మెటీరియల్ తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మరోవైపు డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబూ నాయక్ ఆధ్వర్యంలో గుర్రపు డెక్క తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గండి వద్ద పరిస్థితిని మండలి వెంకట్రామ్ పరిశీలించారు. సాధ్యమైనంత వేగంగా గండి పూడ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్.అండ్.బీ అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించినట్లు తెలిపారు. జనసేన గ్రామ అధ్యక్షులు బండి నాగార్జున, టీడీపీ నాయకులు బొర్రా అగ్గిరాముడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధులతో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం అధికారులు.

### బుధవారం కొమరోలు మండలంలోని ముక్తాపురం, కొమరోలు గ్రామపంచాయతీలలో పర్యటించిన కేంద్ర బృందం. అన్ని శాఖల ద్వారా చేపట్టిన పనులను నిశితంగా పరిశీలించిన అధికారులు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 23.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కొమరోలు మండలంలో అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి పనులను బుధవారం కేంద్ర అధికారుల బృందం సందర్శించి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం , సామాజిక పెన్షన్లు, హౌసింగ్ ,పంచాయతీరాజ్ ,వెలుగు తదితర శాఖల ద్వారా ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. సదరు పనులను పరిశీలించి లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం బుధవారం కొమరోలు మండలంలోని కొమరోలు ముక్తాపురం, గ్రామపంచాయతీలలో పర్యటించారు .ఆ సందర్భంగా వారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా కొమరోలు లోని ఉపాధి హామీ పథకం తో పాటు పలు కార్యాలయాల సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు ప్రభాతశర్మ ,నందలాల్ గుర్జాల్, గిద్దలూరు బేస్తవారిపేట ఏపీడీలు సుబ్బారావు ,భాస్కరరావు ,వెలుగు ఏపీ డి లక్ష్మారెడ్డి ,కొమరోలు ఎంపీడీవో







చెన్నారావు ,గిద్దలూరు హౌసింగ్ డిఈ షేక్ ఖదీర్ భాష, కొమరోలు హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, కొమరోలు ఏపిఓ మహాలక్ష్మి దేవి, కొమరోలు వెలుగు ఏపిఎం రఘునాథ బాబు సీసీలు స్వప్న మోష ,కొమరోలు, ముక్తాపురం గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది ,ఉపాధి హామీ పథకం సిబ్బంది, వివిధ పథకాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు

### ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 23:**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు లేని నిరుపేదలకు చేతి పంపులు వేయుటకు మండల పరిషత్ నిధుల నుండి గ్రామానికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా చేతి పంపులు లేని నిరుపేదలను గుర్తించుట కొరకు తానే స్వయంగా ఇంటింటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించటం జరుగుతుంది అని తెలియ జేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకోవటం, నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సహాయం చేయటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. తన సెగ్మెంట్ లో నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుతో పాటు ఎంపీపీ శ యారం ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు లకు కూడా ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ధన్యవాదాలు తెలియ జేశారు. గ్రామంలో బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా స్వయంగా తానే తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తారు అని ప్రజలు అభినందిస్తూ కొనియాడటం విశేషం. ఇంటింటికి తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తో కలిసి టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్న, నాయకులు దొడ్డక షరీఫ్ యాదవ్, కార్తీక్, పులుగు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రావినూతల అనిల్, అలీబాబు, పంచాయతీ వార్డు మేంబర్ బాపట్ల పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణయుగం

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 23:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్టు ను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిందని వివరిస్తూ గ్రామంలో ఒక్కో కుటుంబానికి అందిన లబ్ధిని గురించి ప్రజలకు వివరించి తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు, దీర్ఘ కాలంగా పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల గురించి స్పందన అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నేతలు కర్రా సుధాకర్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే శ్రీనివాసరావు,బండే



రాఘవ, మండలి రామ్మోహన్ రావు,మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, బచ్చు గోపాల్ కృష్ణ, జొన్నగూటి వెంకన్న, బచ్చు మురళీ, బచ్చు రంగనాథ్ , బచ్చు వేణుగోపాల్, తోట సురేష్, బచ్చు వెంకట కృష్ణారావు,దాసినేని సాంబయ్య ,కంచర్ల ఆనంద్, కమ్మిలి సుబ్రమణ్యం, గాలం శ్రీను,పిల్లి మల్లికార్జున రావు, జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు, కటికల బాలాజీ,కొల్లూరి ఇమ్మనియేలు,నాగిడి రాంబాబు,గోశాల బాల కోటేశ్వరరావు,కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బొంతు రవి చంద్ర, మట్టా బాపూజీ, చెన్నగిరి అయ్యప్ప,చెన్ను గురుమూర్తి, షేక్ బాబావలి,చిరువోలు నరసింహారావు, బచ్చు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు,సవాల్ స్వీకరించే దమ్ము లేదా..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 23:**

పట్టణంలోని స్థానిక పత్తిపాటి గార్డెన్లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశ నిర్వహించారు బాబు షూరిటీ – మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు పాలన మీద, పుల్లారావు అభివృధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరోమారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటివల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగింది. పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటివల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు – పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు.బాబు షూరిటీ – మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు–రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.

## అగ్ని బాధితునికి ఆర్థిక సాయం




**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 23:**

ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన బాధితునికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందించినట్లు మండల గౌడ అధ్యక్షులు అనగాని ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన లుక్కా సీతారామయ్య పూరిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. అతను పేదవాడవుటచే అతనికి గుంటూరు, జిల్లా గీత బందు సేవా ట్రస్ట్ అధ్యక్షులు వీరంకి. రంగారావు గౌడ సంఘ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గీత బంధు సేవా ట్రస్ట్ సభ్యులు అనగాని ఏడుకొండలు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ రావు, బొర్రా సాంబయ్య,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 23**

నరసరావుపేట గడియారం స్తంభం దగ్గర బుధవారం తెల్లవారుజామున షిరిడీ నుండి గుంటూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మారుతి సుధాశ్రీ ట్రావెల్స్‌కు చెందిన ఏపీ 39 టిఏ 8888 నంబర్ గల బస్సు, నరసరావుపేట పట్టణంలోని గడియారం స్థంభం సెంటర్ వద్ద, ఆగివున్న లారీని క్రాస్ చేయబోయే క్రమంలో డ్రైవర్ పొన్నగంటి నాగేశ్వరరావు (పొన్నూరు మండలం) నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడం ఊపిరి పీల్చే విషయంగా మారింది. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోయినా, బస్సు ముందు భాగంలో మాత్రం తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి వాహనాలను క్లియర్ చేశారు. బస్సును రోడ్డుపక్కనకు తరలించి రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు.